ముఖ్యమంత్రి లక్ష్యం ఆరోగ్యాంధ్రప్రదేశ్

- ప్రజారోగ్యానికి సీఎం జగన్ పెద్దపీట
- నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు
- 24, 50, 51, 55 వార్డుల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు



24వ వార్డులో కేస్ షీట్, మందులు అందిస్తున్న కార్పొరేటర్ సారిపల్లి గోవింద్, వైద్య బృందం



51వ వార్డులో చిన్నారికి కేస్ షీట్‌ను అందిస్తున్న కె.కె.రాజు, రెయ్యి వెంకటరమణ, జెడ్సీ కృష్ణ



55వ వార్డులో కేస్ షీట్, మందులు అందజేస్తున్న కార్పొరేటర్ శశికళ



50వ వార్డులో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్

మద్దిపాలెం: ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. జీవీఎంసీ 51వ వార్డు మాధవధార మాధవ స్వామి కల్యాణ మండపంలో 288 సచివాలయానికి సంబంధించి బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి పరిశీలించారు. మెడికల్ టెస్టులు, పలు విభాగాల డాక్టర్ల కౌంటర్లను, రోగులకు అందించే మందులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి ఏయే సమస్యలతో వచ్చారో తెలుసుకున్నారు. అనంతరం కె.కె.రాజు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష శిబిరం ద్వారా రోగులకు మెరుగైన చికిత్స అందించడమే కాకుండా, కొన్ని సమస్యలకు బయట ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారన్నారు. కార్పొరేటర్ వెంకటరమణ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జోన్–5 కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, ఏఎంహెచ్‌వో సునీల్, ఏపీడీ పద్మావతి, పార్టీ మండల అధ్యక్షుడు పైడి కృష్ణారావు మాస్టారు, సీనియర్ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, డైరెక్టర్లు పైడి శ్రీను, దిడ్డి రమేష్, ప్రసూనారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు, 51వ వార్డు నాయకులు పొన్నాడ అప్పారావు మాస్టరు, పైడి ప్రతాప్, బి.తిరుమలరావు, మెట్ట దమయంతి, కరిమిరెడ్డి శ్యామ్, రత్నం, వరలక్ష్మి, రాణి, రెడ్డి, బాను, వినోద్, అప్పలనాయుడు, రంజిత్, జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

300 మందికి వైద్య సేవలు

జీవీఎంసీ 50వ వార్డు 280 సచివాలయానికి సంబంధించి 49వ వార్డు యూపీహెచ్‌సీలోని సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక విధాలుగా కృషి చేస్తున్నారన్నారు. దాదాపు 300 మందికి పైగా ఓపీ సేవలు వినియోగించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పైడి కృష్ణారావు మాస్టారు, పొన్నాడ అప్పారావు మాస్టారు, సబ్బవరపు శ్రీను, వేణు, రామారావు, యూపీహెచ్‌సీ డాక్టర్ కె.పి.నాయుడు, డాక్టర్లు, సచివాలయ అడ్మిన్, సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి రక్ష

సీతమ్మధార: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఒక వరమని 25వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవింద్ అన్నారు. 24వ వార్డు రేసపువానిపాలెం ఆరోగ్య కేంద్రంలో 25వ వార్డు పరిధి 131 సచివాలయానికి సంబంధించి ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారిని కార్పొరేటర్ పలకరించి మాట్లాడారు. ఉచితంగా పంపిణీ చేసిన మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు మన్మోహన్, సచివాలయ అడ్మిన్ హరికృష్ణ, వెల్ఫేర్ మణి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఏపీడీవో దుర్గాప్రసాద్, సచివాలయ కన్వీనర్లు వి.బాబు, సారిపల్లి సంతోష్, పద్మ, గోవిందమ్మ, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

187 మందికి వైద్య సేవలు

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 55వ వార్డు 250 సచివాలయం పరిధిలోని ప్రజలకు రైల్వే న్యూకాలనీ సుబ్బలక్ష్మీనగర్‌లోని ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. సుమారు 187 మంది వివిధ వైద్య సేవలు పొందుకున్నారు. కార్పొరేటర్ కె.వి.ఎస్.శశికళ చేతుల మీదుగా రోగులకు కేస్ షీట్లు, మందులు అందజేశారు. 250 సచివాలయ కన్వీనర్ ఆళ్ల గోపి, పార్టీ వార్డు నాయకులు దుప్పలపూడి శ్రీనివాసరావు, సచివాలయ, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవలు బాగున్నాయి



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చాలా బాగుంది. డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి తగు సూచనలిస్తున్నారు. ఈ అవకాశాన్ని మేము ఉపయోగించుకున్నాం.

– పులి ప్రకాష్‌రావు, మాధవధార, 51వ వార్డు

కంటి వైద్య పరీక్షలు చేశారు



ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఉందని వలంటీర్లు సమాచారం అందించారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ఇంటికి వచ్చి పలు టెస్టులు చేశారు. వైద్యులు పరీక్షించి కంటికి ఆపరేషన్ చేయించాలన్నారు. ప్రస్తుతం మందులు రాశారు.

– అడివి రాజు, గాంధీనగర్–2, 51వ వార్డు

వైద్య సేవలపై వృద్ధుడి సంతోషం



ఆరోగ్య సురక్ష శిబిరంలో మందులు తీసుకుంటున్న అప్పలనరసయ్యరెడ్డి

రేసపువానిపాలెం ఆరోగ్య కేంద్రంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి రేసపువానిపాలేనికి చెందిన చుక్క అప్పలనరసయ్యరెడ్డి(65) ఆరోగ్యం బాగులేకపోవడంతో నడవలేక స్టాండ్‌ను చేతితో పట్టుకుని వచ్చాడు. ఆ వృద్ధుడికి వెంటనే వైద్యులు అత్యవసర చికిత్సలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. దీంతో అతడు ఉచిత వైద్య సేవలపై సంతోషం వ్యక్తం చేశాడు.

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ



పడిపూజలో పాల్గొన్న మంత్రి అమర్‌నాథ్, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు

సీతమ్మధార: జీవీఎంసీ 14వ వార్డు నరసింహనగర్ దరి ధర్మశాస్త అయ్యప్ప స్వామి పీఠంలో కమిటీ సభ్యులు, పీఠం స్వాముల ఆధ్వర్యంలో బుధవారం పడిపూజ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు హాజరై ప్రత్యేక పూజలు చేసి హారతి సమర్పించారు. కమిటీ సభ్యులు ఆళ్ల శివగణేష్, అమర్‌రెడ్డి, మహేష్, గాలి ప్రసాద్, జీలకర్ర నాగేంద్ర, వర్మ, నాయుడు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్విజ్ పోటీ



విజేతలతో క్విజ్ మాస్టర్ సూర్యారావు

సీతంపేట: ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు బుధవారం క్విజ్ నిర్వహించారు. 60 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వర్తమాన అంశాలు, జాతీయ ఉద్యమం, సంస్కృతి, రాజ్యాంగం, శాస్త్ర సాంకేతికం, ఆర్థిక విషయాలు, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వివిధ విషయాలపై ప్రశ్నలు సంధించారు. గెలిచిన టీమ్‌కు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ సహ కార్యదర్శి డి.వి.సూర్యారావు క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించారు.

రైల్వే ఉద్యోగులకు బోనస్‌పై హర్షం

తాటిచెట్లపాలెం: రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్ ప్రకటించడంపై ఆల్ ఇండియా ఓబీసీ రైల్వే ఎంప్లాయిస్ ఫెడరేషన్, జాతీయ జనరల్ సెక్రటరీ, ఆల్ ఇండియా ఓబీసీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, ప్రెసిడెంట్ డాక్టర్ పెదిరెడ్ల రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. దసరాకు ముందుగా సుమారు 11 లక్షల మంది ఉద్యోగులకు తీపి కబురు అందించిందని తెలిపారు. రైల్వే సిబ్బందికి బోనస్ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

దుర్గాదేవి మండపం సందర్శన



అమ్మవారిని దర్శించుకుంటున్న కె.కె.రాజు, బర్కత్ అలీ తదితరులు

మద్దిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు రైల్వే క్వార్టర్స్‌లో శ్రీరామనవమి, స్మార్ట్‌బాయ్స్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాన్ని బుధవారం నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త దర్శించి అమ్మవారికి పూజలు చేశారు. ఆయన వెంట కార్పొరేటర్ బర్కత్ అలీ, సదరం జ్ఞానేష్, బి.రామలక్ష్మి, జోత్స్న, గురుమూర్తి ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.55 వేల విరాళం



చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ ఉషశ్రీ, రవినాయుడు దంపతులు

సీతంపేట: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అక్కయ్యపాలెం జగన్నాథపురంలోని శ్రీకనకదుర్గా ఆలయ అభివృద్ధికి బుధవారం 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ, రవినాయుడు దంపతులు చిక్కాల నాయుడు జ్ఞాపకార్థం చెక్కు రూపంలో రూ.55 వేల విరాళం అందజేశారు. ఈ విరాళంతో ఆలయం గర్భగుడికి టేకు తలుపులు తయారు చేయిస్తామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

మహాలక్ష్మిగా లలితాదేవి



లలితా పీఠంలో మహాలక్ష్మి అలంకరణలో లలితాదేవి



సీతంపేట పార్వతీశ్వరాలయంలో లలితాదేవిగా పార్వతీదేవి



మురళీనగర్‌లో మహాలక్ష్మీదేవిగా లలితాదేవి

సీతంపేట: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం అక్కయ్యపాలెం లలితానగర్ లలితా పీఠంలో అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం లలితాదేవికి పంచామృతాభిషేకం, అర్చన, గోపూజ, శతచండీ పారాయణ, మహాలింగార్చన, రుద్రాభిషేకం, గర్భాలయంలో శ్రీచక్రనవావరణ పూజలు చేశారు. సాయంత్రం సుదర్శన హోమం, మహాలక్ష్మి హోమం, చండీ హోమాలు జరిగాయి. గురువారం లలితాకామేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తారని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు.

లలితాదేవిగా పార్వతీదేవి

సీతంపేట పార్వతీశ్వరాలయంలోని పార్వతీదేవి బుధవారం లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు శివాజీశర్మ పర్యవేక్షణలో లలితా సహస్రనామార్చన, ఖడ్గమాలార్చన, గాయత్రి నామార్చన, చండీ హోమం జరిపారు. సాయంత్రం మహిళలు సామూహికంగా లలితాపారాయణ పఠించారు. గురువారం బాలా త్రిపురసుందరి అలంకారంలో దర్శనమిస్తారని అర్చకులు తెలిపారు.

మహాలక్ష్మీదేవిగా లలితాదేవి

మురళీనగర్: మురళీనగర్ రామాలయంలోని లలితాదేవి ఆలయంలో బుధవారం అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఎర్రకమలాలతో పూజలు చేశారు. అమ్మవారికి మహిళలు అప్పాలు ప్రసాదంగా సమర్పించారు. ఆలయ కార్యదర్శి సనపల వరప్రసాద్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

22 నుంచి ధ్యానమందిర ఉత్సవాలు



కరపత్రిక ఆవిష్కరణ చేస్తున్న ధ్యాన మందిర కమిటీ ప్రతినిధులు

తాటిచెట్లపాలెం: రైల్వే న్యూకాలనీ రైల్వే ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ ఎదురుగా గల షిర్డిసాయిబాబా ధ్యాన మందిరంలో మందిర వార్షికోత్సవం, దసరా మహోత్సవాలకు సంబంధించిన కరపత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ నెల 22 నుంచి 24 వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ధ్యానమందిర వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు తెలిపారు. 22వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు విఘ్నేశ్వర పూజ, పంచామృతాభిషేకాలు, 23న భక్తుల స్వహస్తాలతో విశేష అభిషేకాలు, 108 బిందెలతో జలాభిషేకం, 24వ తేదీ దసరా, ఆలయ 29వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణలతోపాటు బాబా వారి 105వ మహా సమాధి సందర్భంగా మధ్యాహ్నం 2.30 గంటల నుంచి దీపారాధన కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు త్రిపురాన రాంబాబు, మహదాస్యం శ్రీనివాసరావు, నూకల వెంకటరమణ, గురిజ రంగారావు, గొంప సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ సాహిత్యం జీవనది



మాట్లాడుతున్న సాహితీవేత్త ఆచార్యులు

సీతంపేట: సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ప్రిజమ్ కళాశాలలో బుధవారం సంప్రదాయ సాహిత్యం, విశిష్టత అనే అంశంపై సాహితీవేత్త టి.పి.ఎన్.ఆచార్యులు ప్రసంగించారు. సంప్రదాయ సాహిత్యం జీవనదైన గంగానది ప్రవాహం వంటిదని, ఎన్ని అడ్డంకులు వచ్చిన ప్రవహిస్తూనే ఉంటుందన్నారు. ఆదికవి వాల్మీకి నుంచి నేటి ఆధునిక కవుల వరకు సంప్రదాయ కవిత్వ ప్రభావం చూపుతూనే ఉందన్నారు. ప్రబంధ కవుల తర్వాత వచ్చిన భావ, అభ్యుదయ, విప్లవ, దిగంబర కవుల సాహిత్యం సంప్రదాయ సాహిత్య పునాదుల మీదే వెలిసిందన్నారు. వాల్మీకీ రాసిన రామాయణం, వ్యాసుడు రాసిన భారతం, భాగవతం, కాళిదాసు రచించిన రచనలు నేటికీ చిరస్మరణీయాలుగా నిలిచాయని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు సంప్రదాయ సాహిత్యం నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. డాక్టర్ డి.వి.సూర్యారావు సంప్రదాయ సాహిత్య వివరణ, సాహిత్య ప్రక్రియల ఆవిర్భావం వివరించారు. సభాధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ సాహిత్యానికి మూలస్తంభం సంప్రదాయ సాహిత్యమేనన్నారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు చిన సూర్యనారాయణ, కొత్తూరి రమణ, కె.వి.ఎస్.మూర్తి, రామతాత, కుప్పిలి భీమేశ్వరరావు, రాఘవాచార్యులు, రాధారాణి పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడికి గాయాలు

మద్దిపాలెం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో లారీ ఢీకొని ఓ యువకుడికి గాయాలైన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. సునీల్‌కుమార్ అనే యువకుడు ఎన్‌జీజీవోస్ కాలనీలో తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్నాడు. కంచరపాలెం ఐటీఐలో డ్రైవింగ్ కోర్సు నేర్చుకుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం ఐటీఐకి వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరి జాతీయ రహదారి కెమికల్ ఇంజినీరింగ్ కాలేజీ వద్దకు వచ్చేసరికి అదే మార్గంలో ఓ లారీ వెనుక నుంచి వచ్చి సదరు యువకుడిని బలంగా ఢీట్టింది. ఆ యువకుడి తలకి బలమైన గాయమై కిందపడి స్పృహ కోల్పోయాడు. వెంటనే క్షతగాత్రుడిని చికిత్స కోసం సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. సునీల్‌కుమార్ తల్లి జల్లూరి శ్యామలత ఫిర్యాదు మేరకు సీఐ ఎస్.సాయి నేతృత్వంలో ఏఎస్ఐ ఆదిరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రానికి భవిష్యత్



మాట్లాడుతున్న ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు



సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులు, కన్వీనర్లు

- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు
- జేసీఎస్ మండలం–1 శ్రేణులతో సమావేశం

సీతమ్మధార: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు, ప్రజలకు అన్ని విధాలా భరోసా ఉంటుందని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. సీతమ్మధార కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నియోజకవర్గ జేసీఎస్ మండలం–1 (14, 24, 25 వార్డులు)కు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. దివంగత మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ పార్టీలు, కుల మతాలకతీతంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందనన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలను వైఎస్సార్‌సీపీ గెలవబోనుందని జోస్యం చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారన్నారు. మన.. మన బిడ్డల భవిష్యత్తు కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. టీడీపీ, జనసేన, ఎల్లో మీడియా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తోందని, ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, సారిపల్లి గోవింద్, యాత కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లి సుజాత, మండల ఇన్‌చార్జి కర్రి మురళీకృష్ణ రెడ్డి, జి.వి.రమణి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, సింహాచలం దేవస్థానం బోర్డు సభ్యుడు సంపంగి శ్రీనివాసరావు, తాడి జగన్నాథ్‌రెడ్డి, గుడ్ల భాస్కర్‌రెడ్డి, గుడ్ల అశోక్‌రెడ్డి, ఎం.సునీల్‌కుమార్, కోడూరి సుశీల, కె.సత్యనారాయణ, దల్లి రామకృష్ణారెడ్డి, మువ్వల సంతోష్, రామిరెడ్డి, పద్మావతి, చిన్న, సీతాకుమారి, బొచ్చు కృష్ణ, సీనియర్ నాయకులు, జేసీఎస్ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు, నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన లఘుచిత్రాల ప్రదర్శన

సీతంపేట: వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న దసరా లఘుచిత్రాల ప్రదర్శన బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ దేశ విదేశాల్లో అవార్డులు పొందిన లఘు చిత్రాలను రెండు రోజుల పాటు ప్రదర్శించామన్నారు. ఇండియాతోపాటు బంగ్లాదేశ్, నేపాల్, కొరియా, ఇరాన్ తదితర దేశాలకు చెందిన లఘుచిత్రాలు ప్రదర్శించినట్లు తెలిపారు. వీటిలో ఎక్కువ మానవ సంబంధాలు, మానవ విలువలు, సామాజిక బాధ్యత అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. బి.చిన్నారావు, శ్రీమన్నారాయణ, సుధాకర్, అపర్ణ, మూర్తి, ఉషారాణి పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

డాబాగార్డెన్స్: ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ విశాఖ డివిజన్ ఏర్పడి బుధవారం నాటికి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా డివిజినల్ కార్యాలయం ఆవరణలో యూనియన్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు మల్లాది కామేశ్వరి, కార్యదర్శి వరప్రసాదరావు మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా కార్మిక సంక్షేమానికి, సభ్యుల అభ్యున్నతికి పని చేస్తున్నట్లు తెలిపారు. 1974 అక్టోబర్ 18న మచిలీపట్నం డివిజన్ నుంచి విశాఖపట్నం డివిజన్ ఏర్పడిందన్నారు. 74లో ప్రెసిడెంట్‌గా పని చేసిన రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యుడు ఎస్. కృష్ణమూర్తి మాట్లాడుతూ సంస్థ ఉన్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా స్వర్ణ జయంత్యుత్సవ లోగో ఆవిష్కరించారు.

మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కె.కె.రాజు, కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ

మద్దిపాలెం: జీవీఎంసీ 51వ వార్డు మాధవధార వుడా కాలనీలో రూ.48.90 లక్షలతో యూజీడీ నెట్‌వర్క్ పనులకు బుధవారం శంకుస్థాపన జరిగింది. కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు పనుల శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించాలనే సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, డ్రెయిన్లు, ఆస్పత్రులు, స్కూళ్లు,అంగన్‌వాడీ సెంటర్లు తదితర వాటికి సంబంధించి రూ.187 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇంకా రూ.70 కోట్లతో వివిధ పనులకు సంబంధించి త్వరలోనే పూర్తిచేస్తామని చెప్పారు. కార్పొరేటర్ వెంకటరమణ మాట్లాడుతూ వార్డులో ఇప్పటివరకు సుమారు రూ.17 కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పైడి కృష్ణారావు మాస్టారు, మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, డైరెక్టర్లు పైడి శ్రీను, దిడ్డి రమేష్, ప్రసూనారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు, ఈఈ శేఖర్, డీఈ సతీష్, ఏఈ ఇమ్మాన్యుయేల్, మోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, 51వ వార్డు సీనియర్ నాయకులు రాజంరాజు, పైడి ప్రతాప్, బి.తిరుమలరావు, విశ్వనాథరాజు, మెట్ట దమయంతి, కరిమిరెడ్డి శ్యామ్, పొన్నాడ అప్పారావు మాస్టారు, పప్పల లక్ష్మణ్, రత్నం, వరలక్ష్మి, ధర్మవతి రాణి, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మప్రచార వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

మద్దిపాలెం: టౌన్ కొత్తరోడ్డులోని జగన్నాథ స్వామి ఆలయంలో ఈ నెల 22 నుంచి 28 వరకు ధర్మప్రచార వారోత్సవాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికను బుధవారం దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ 53వ వార్డు మద్దిపాలెం రాణాప్రతాప్‌నగర్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో టి.రాజగోపాల్ రెడ్డి, చైర్మన్ మారోజు శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు కంటుముచ్చు సాగర్, సూరుని రాము, కంచర్ల రవి, ధనాల రాంబాబు, ఎక్స్ అఫీషియో సభ్యులు జగన్నాథాచార్యులు పాల్గొన్నారు.

నరసింహ స్వామిగా ప్రసన్న వేంకటేశ్వరుడు



సీతమ్మధార: నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని మహాగణపతి, ప్రసన్న వేంకటేశ్వర, అయ్యప్ప, షిర్డీసాయిబాబా దేవాలయంలో దేవీ శరన్నవరాత్రులు, వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ప్రధాన అర్చకుడు రాజాస్వామి ఆధ్వర్యంలో అర్చక బృందం ఉదయం 6 గంటలకు ప్రసన్న వేంకటేశ్వర స్వామిని నరసింహ స్వామిగా అలంకరించి భక్తులకు కల్పించారు. రాత్రి 7 గంటలకు వెంకన్న ఊరేగింపు జరిగింది. ఆలయ ఈవో శేఖర్‌బాబు, సిబ్బంది శివ, వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.

ధర్మప్రచార వారోత్సవాలు ప్రారంభం

మహాగణపతి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి, అయ్యప్ప, షిర్డీసాయిబాబా ఆలయంలో బుధవారం రాత్రి ధర్మప్రచార వారోత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు ప్రారంభించారు. ఈ నెల 24 వరకు ఆలయంలో వారోత్సవాలు జరుగుతాయి. రాధాప్రసాద్‌చే భాగవతం నిర్వహించారు. కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, ఆలయ చైర్మన్ శ్రీనివాసరాజు, ఈవో పైలా శేఖర్‌బాబు, కిరణ్‌రెడ్డి, వీరబాబు, ఎం.వి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.